www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
ఆదివారం 26.01.2025



# బాలికల పాఠశాలలో కండోమ్స్

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా జగిత్యాల సీఎస్ఐ బాలికల ఉన్నత పాఠశాల
- ఆవరణలో కండోమ్స్, మద్యం సీసాలు
- విద్యార్థులను ఎత్తిస్తున్న హెచ్ఎం మండిపడుతున్న తల్లిదండ్రులు
- చర్యలు తీసువాలని విద్యార్థి సంఘాల ఆందోళన

కలంజ్యోతి, జగిత్యాల : గుడి తరువాత అంతే పవిత్రంగా బడిని చూస్తాం. కానీ ఈ పాఠశాల మాత్రం అపవిత్రంగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పాఠశాల పరిస రాల్లో ఎక్కడపడితే అక్కడ కండోమ్ ప్యాకెట్లు, మద్యం సీసాలు కనిపిస్తున్నాయంటే జగిత్యాల సీఎస్ఐ బాలికల పాఠశాలలో పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాఠశాల ఆవరణలోని కండోమ్ ప్యాకెట్లను, మద్యం బాటిళ్లను ఉపాధ్యాయులు విద్యార్థినులతో శుభ్రం చేయించడంపై స్థానిక ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల సీఎస్ఐ బాలికల ఉన్నత పాఠశాలను శుభ్రం చేయించేందుకు ఉపాధ్యాయులు సిద్ధమయ్యారు. అది కూడా అటెండర్లతో కాకుండా.. విద్యార్థినుల చేత శుభ్రం చేయించారు. స్కూల్ ఆవరణలో ఉన్న చెత్తను బాలికలు ఊడ్చుతుండగా.. వారికి కండోమ్ ప్యాకెట్లు కనిపించాయి. ఆందోళనకు గురైన విద్యార్థినులు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ టీచర్లు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా మాట్లాడారు. ఈ విషయం మీడియా ప్రతినిధులకు, విద్యార్థినుల తల్లి దండ్రులకు తెలిసింది. దాంతో పాఠశాల హెడ్‌మాస్టర్ సీఎస్ఐ చర్చ సెక్రటరిని ప్రశ్నించగా.. 'సమాజంలో ఇదంతా సహజమేనని, దానికి మేం ఏం చేయాలని నిర్లక్ష్యంగా మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలకు తాము కాపలా ఉండాలా?' అంటూ ఉపాధ్యాయుల నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. దీనిపై డీఈవో రాములును వివరణ కోరగా వెంటనే ఎంఈఓను పంపించి వివరాలు సేకరించి వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. జగిత్యాల పట్టణ పోలీసులు ఈ ఉదంతంపై దృష్టి సారించి, పాఠశాల ఆవరణను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.



## మాస్టర్ ప్లాన్ అభ్యంతరాలపై చర్యలు తీసుకుంటాం

### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

కలంజ్యోతి, నిర్మల్ : నిర్మల్ పట్టణంలో అమలు చేయనున్న మాస్టర్ ప్లాన్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చూస్తామని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. నిర్మల్ మున్సిపల్ చివరి సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏలేటి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు ఎజెండా అంశాలపై చర్చించారు. ప్రధానంగా నిర్మల్ పట్టణ మాస్టర్ ప్లాన్ తో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై 591 అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు. వీటిలో ప్రజా ప్రయోజనాలున్న అభ్యంతరాల సవరణకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ ఖమర్ అహ్మద్, డీఈ హరిభువన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆధునిక వసతులతో ఉస్మానియా

- ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణంపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి
- భవన నిర్మాణ నిబంధనలు పూర్తిగా పాటించాలి
- పార్కింగ్, ఫైర్‌స్టేషన్, ఎస్టీపీ, హెలీ అంబులెన్స్ సౌకర్యాలు
- అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజిన్ సులువుగా రాకపోకలు
- ఆధునిక పద్ధతిలో మార్చురీ, బాడీ ఫ్రీజింగ్
- 31న ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన

2లో



## హెల్మెట్ ధరిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం

మంత్రి కొండా సురేఖ

2లో

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

మంత్రి సీతక్క

3లో





# హెల్మెట్ ధరిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం

## మంత్రి కొండా సురేఖ

**కలంజ్యోతి, వరంగల్ :** వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదానంలో రోడ్ సేఫ్టీ అవేర్ నెస్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ద్విచక్ర వాహనం నడిపారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రమాదాలు అనుకోకుండా సంభవిస్థాయి అలాంటి సమయాలలో హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలను కాపోడుకోవచ్చు. కార్యక్రమంలో వరంగల్ కమిషనర్, అంబర్ కిషోర్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరికి కత్తి పోట్లు

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఇద్దరు వ్యక్తులపై కత్తులతో దాడి చేసినట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. ఎస్ఐ, స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన గుండోజు చంద్రశేఖర్ కు జగిత్యాలకి చెందిన నవ్య అనే యువతితో 2021లో వివాహం జరిగింది. ఏడాది తర్వాత ఇద్దరి మధ్యలో కలహాలు వచ్చి దూరంగా ఉంటున్నారు. ఆ సమయంలో జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్లో చంద్రశేఖర్ పై వరకట్న కేసు నమోదు అయింది. తర్వాత రెండుసార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగింది. అయితే ఆదివారం మళ్లీ మాట్లాడుకునేది ఉండగా, ఆ విషయంలో అమ్మాయి తండ్రి, ఇద్దరు సోదరులు చంద్రశేఖర్ ఇంటికి వెళ్ళారు. ఈ క్రమంలో గొడవ తలెత్తడంతో చంద్రశేఖర్, మరి కొందరు అమ్మాయి బ్రదర్స్ పై కత్తులతో దాడికి పాల్పడ్డారు. అయితే పూర్తి విచారణ తర్వాత మరిన్ని వివరాలు తెలియజేస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.

# ఆధునిక వసతులతో ఉస్మానియా

## ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణంపై సమీక్షలో సీఎం



**కలంజ్యోతి, హైదరాబాద్ :** రానున్న వందేళ్ల అవసరాలకు తగినట్లు పూర్తి ఆధునిక వసతులతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి ఏ విషయంలోనూ రాజీపడొద్దని ఆయన అధికారులకు సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ఈ నెల 31న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆస్పత్రి నిర్మాణంపై తన నివాసంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఉస్మానియా ఆస్పత్రి భవన నిర్మాణాలతో పాటు బోధన సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినులకు వేర్వేరుగా నిర్మించే హాస్టల్ భవనాల విషయంలోనూ పూర్తి నిబంధనలు పాటించాలని సీఎం సూచించారు. భవన నిర్మాణాలు, పార్కింగ్, ల్యాండ్ స్కేప్ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. రాకపోకలు సాగించేలా నలువైపులా రహదారులు ఉండాలని.. అవసరమైన చోట ఇతర మార్గాలను కలిపేలా అండర్‌పాస్‌లు నిర్మించాలని సీఎం సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగులు, సహాయకులు, పరామర్శకు వచ్చే వారి వాహనాలు నిలిపేందుకు వీలుగా అండర్‌గ్రౌండ్‌లో రెండు ఫ్లోర్లలో పార్కింగ్ ఉండాలన్నారు. డార్మిటరీ, ఫైర్ స్టేషన్, క్యాంటిన్, మూత్రశాలలు, ఎస్టీపీలు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పిల్లలు విదేశాల్లో స్థిరపడుతుండడంతో వారు వచ్చేందుకు రెండు మూడు రోజులు పడుతున్నదని.. అప్పటి వరకు మృతదేహాలను భద్రపర్చేందుకు ఆధునిక సౌకర్యాలతో మార్చురీ, బాడీ ఫ్రీజింగ్ నిర్మాణాలు ఉండాలని సీఎం సూచించారు. అవయవాల మార్పిడి.. అత్యవసర సమయాల్లో రోగుల తరలింపునకు వీలుగా హెలీ అంబులెన్స్‌లు వినియోగిస్తున్నందున హెలీప్యాడ్ నిర్మాణం చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఆస్పత్రిలో అడుగుపెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉండాలని.. ఆసుపత్రికి వచ్చామనే భావన ఉండకూడదని సీఎం సూచించారు. ఆసుపత్రి భవన నిర్మాణాలకు సంబంధించిన నమూనాల్లో పలు మార్పులు చేర్పులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి సంయుక్త కార్యదర్శి సంగీత సత్యనారాయణ, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ, ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

చేస్తున్న పచ్చని



పైన నల్లని మబ్బు.. పొలంలో పచ్చని పైరు.. మోటార్ నుండి వెచ్చని నీరు.. ఈ దృశ్యం చూడడానికి రెండు కళ్లు సరిపోవడం లేదు కదూ..! ఇంతటి పచ్చదనం చూసి కోనసీమ అనుకునేరు.. మన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలోని పంటపొలాలు. యాసంగిలో రైతులు వరి సాగు చేయగా పైరు పచ్చదనంతో కళకళలాడుతోంది. పచ్చని పొలం గట్లతో ప్రకృతి అందాలు అదరహో అనిపిస్తున్నాయి. ప్రకృతి కను చూపు మేర పచ్చని పైరు కనువిందు చేస్తోంది. ఈ అందాలను చూసి ప్రకృతి ప్రేమికులు పరవశించిపోతున్నారు. చేండ్లు భూమాతకు పచ్చని చీర కట్టినట్టుగా ఉండడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు కొద్ది సేపు ఆగి పచ్చదనాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ అపురూప చిత్రాన్ని రుద్రవరం గ్రానికి చెందిన పులి మన్షి క్లిక్ అనిపించారు.



కలంజ్యోతి, రాజన్న సిరిసిల్ల

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామ ప్రముఖులు కార్తికేయ ఇండస్ట్రీస్ యజమానులు విభూతి శివకుమార్, విభూతి సోమశేఖర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు, ఒక జత బూట్లు, నోట్ బుక్స్ అందజేశారు. దాదాపుగా రూ.45 వేల విలువ గలిగిన ఈ వస్తువులు వారి సేవా సంఘం రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ తరపున విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జయశ్రీ, రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ శరత్ చౌదరి, అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్, తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శి తోట వైద్యనాథ్, నర్సంపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు యుగేందర్, రోటరీ క్లబ్ నర్సంపేట బాధ్యులు రాజశేఖర్, జైపాల్ రెడ్డి, రాహుల్, లింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, ఉపాధ్యాయులు ఇంద్ర కర్ణాకర్, పద్మ, రమణయ్య, సురేష్, వీరస్వామి, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.








# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## మంత్రి సీతక్క

**కలంజ్యోతి, ములుగు :** ములుగు జిల్లా కేంద్రంలో ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ రోడ్డు మహోత్సవాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన 3కే రన్ కార్యక్రమాన్ని వారు జెండా ప్రారంభించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 3కే రన్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుపదులు అందజేశారు. కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, ఆర్టీఏ డిప్యూటీ కమిషనర్, ఓఎస్ డి.దళ్ కమాండర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు కూల్చివేత?

**కలంజ్యోతి, వరంగల్ :** వరంగల్ లోని కట్టడాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు ఆదివారం కూల్చేశారు. జిల్లా కేంద్రం హంటర్ రోడ్డులో 400 గజాల స్థలాన్ని మందకృష్ణతో పాటు మరో ఇద్దరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారంటూ గతంలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందాయి. అక్రమ నిర్మాణాలను కూల్చివేయలేదని, తన భూమిని ఇంకా ఆక్రమించి ఉన్నారంటూ నంబూరి చారుమతి అనే మహిళ జాతీయ మానవహక్కుల కమిషన్ ను ఆశ్రయించారు. అధికారులు దీనిపై విచారించి ఇది అక్రమ కట్టడాలుగా తేల్చారు. కాగా, జాతీయ మానవ హక్కుల కమిషన్ సైతం ఈ నెల 24వ తేదీ లోపు అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని ఆదేశించింది. ఈ విషయమై మంద కృష్ణమాదిగ జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశాలను రద్దు చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. దాంతో మున్సిపల్ సిబ్బంది



ఆ కట్టడాలను కూల్చివేశారు

కాగా, వరంగల్ హంటర్ రోడ్డులో తమకు చెందిన 400 గజాలను మందకృష్ణ మాదిగతో పాటు జ్యోతి, ఇద్దయ్యలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని రెండున్నరేళ్ల క్రితం అధికారులకు నంబూరి చారుమతి ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన ఉన్నతాధికారులు ఆక్రమణ నిజమేనని తేల్చి కట్టడాలను కూల్చి వేయాలని 2022 సెప్టెంబర్ లో ఆదేశాలిచ్చారు. రెండేళ్లు దాటినా కూల్చి వేయలేదని చారుమతి జాతీయ మానవ హక్కుల కమిషన్ని ఆశ్రయించగా జనవరి 24లోపు నిర్మాణాలను నేలమట్టం చేయాలని ఆదేశించింది. ఎన్ హెచ్ ఆర్ సీ ఉత్తర్వులను రద్దు చేయాలని మందకృష్ణ హైకోర్టును ఆశ్రయించినా ఊరట దక్కలేదు. దాంతో మున్సిపల్ సిబ్బంది నిర్మాలను ఆదివారం కూల్చివేశారు.

## ఉమ్మడి మెదక్ ప్రజలకు గణతంత్ర శుభాకాంక్షలు

**కలంజ్యోతి, నర్సాపూర్ : గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.**



## మరో రైతు బలవన్మరణం

**కలంజ్యోతి, నిర్మల్ :** రైతుల ఆత్మహత్యల పటంపర కొనసాగుతోంది. తాజాగా శనివారం రోజున ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం వర్తమన్నూర్ గ్రామానికి చెందిన మైల నర్సయ్య (55) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన పొలంలోనే చెట్టుకు ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకొన్నాడు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. కాగా అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.ఈ మేరకు బజార్ హత్నూర్ పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేపట్టారు.



# ఇందిరమ్మ ఇళ్లలో దివ్యాంగులకు ప్రత్యేక కోటా ఇవ్వండి

**కలంజ్యోతి, నిర్మల్ :** వికలాంగుల సంక్షేమ సంఘం తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి, జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ను రాష్ట్ర కన్వీనర్ సట్టి సాయన్న, కో కన్వీనర్ ప్రవీణ్ కుమార్ లు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు దివ్యాంగులకు ప్రత్యేక హోదా కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు



ఇచ్చిన అమలు చేయాలని కోరారు. జీవో నెంబర్ 33 ప్రకారం దివ్యాంగులకు 50 శాతం ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలని, జీవో నెంబర్ 13 ప్రకారం దివ్యాంగులకు ఆర్థిక పరిమితి లేకుండా దివ్యాంగుల కుటుంబాలకు రేషన్ కార్డులు అంతోదయ కార్డులను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కార్యనిర్వాక కార్యదర్శి తేనుగొండ ముత్యం, కోశాధికారి కే భగవాన్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ నరసయ్య, జి శ్రీనివాస్, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు విగ్రహాల ఏర్పాటు అభినందనీయం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** మహనీయుల స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకొని వారు చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో 9వ వార్డులో మహాత్మా జ్యోతిరావు బాపులే, సావిత్రిబాపులే విగ్రహ ఆవిష్కరణ చేసి, అంగడి బజార్ లో చేనేత విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు బాపులే, సావిత్రిబాపులే వంటి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు శ్రీలత రామ్మోహన్ రావు, కృష్ణ హరి, హరి అశోక్ కుమార్, మానాల కిషన్, లక్ష్మి నారాయణ,అశోక్, బాలే శంకర్, సంపత్, దుమలరాజ్ కుమార్, బోగ చిన్న జిఆర్, నాగయ్య, చేటుపల్లి సుధాకర్, శ్రీనివాస్, శ్రీమంజరి, ఉపాధ్యాయ, కుల సంఘాల నాయకులు, కౌన్సిలర్ లు, నాయకులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న మంత్రి

**కలంజ్యోతి, వరంగల్ : మంత్రి కొండ సురేఖ మానవత్వం చాటుకున్నారు. శనివారం వరంగల్ నుంచి హనుమకొండ వస్తుండగా ఉర్సు గుట్ట, జక్కులోదీ క్రాస్ రోడ్డు వద్ద ఓ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. అదే దారిలో వెళ్తున్న మంత్రి వెంటనే తన కాన్వాయ్ నుంచి దిగివచ్చి క్షత్ర గాత్రుడికి, సహాయం అందించారు. గాయపడిన వారిని పోలీసు వాహనంలో ఆస్పత్రికి తరలించారు. బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఎంజీఎం సూపరింటెండెంట్‌కు ఫోన్ చేసి ఆదేశించారు.**





# ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

**కలంజ్యోతి, జగిత్యాల :** పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం ఓటరు అవగాహన ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఆర్డీఓ హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద మినీ స్టేడియం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో, యువకులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రవి కుమార్, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సిఅధికారులు, ప్రభుత్వ అధికారులు, డాక్టర్ గోపాల చారి, విద్యార్థులు పాల్గొన్నారు.




# నర్సాపూర్ లో ఓటర్ దినోత్సవం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి నర్సాపూర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ భూపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రావు, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా విధిగా ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శేషసాయిచారి, ఎల్లంకి కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, ఆర్డీఓ కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం

## కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం వంటిదని, దీన్ని వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు. జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుంచి ధర్మసాగర్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఓటరు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని తెలిపారు. విద్యార్థులందరూ తమకు ఓటు హక్కు వయసు రాగానే తమ పేర్లను నమోదు చేసుకొని తప్పకుండా ఓటు వేయాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం మరింత పెరగాలన్నారు. విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించి వారందరూ ఓటు వేసేలా చూడాలన్నారు. అధికారులు ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి అన్ని ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ విద్యార్థుల ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్




అహ్మద్, కిషోర్ కుమార్ లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ పి.రామారావు, తాహసిల్దార్లు రాజు, సంతోష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఓటరు దినోత్సవం**

జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమావేశానికి హాజరైన వారితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధ ఓటర్లను, ట్రాన్స్ జెండర్, మహిళ, నూతన యువ ఓటర్లను శాలువాతో సన్మానించి పూల మొక్కలను అందజేసి అభినందించారు. వీరందరూ ఓటర్లందరికి ఆదర్శమని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకున్న విద్యార్థులందరికీ అదనపు కలెక్టర్లతో కలిసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ రామారావు, డిఎంహెచ్ఓ రాజేందర్, సిపిఓ జీవరత్నం, వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ట్రాన్స్ జెండర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, యువకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



WANTED విలేకరులు కావలెను




'కలంజ్యోతి' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది. ప్రజలకు, ప్రభుత్వానికి, నాయకులకి మధ్య సమాచార వారధిగా, ప్రజా సమస్యల పరిష్కార దిశగా, పాఠకుల దిక్సూచిగా 'కలంజ్యోతి' పాఠకుల మన్ననలను పొందుతున్నది. మరింత నాణ్యమైన వార్త సమాచారాన్ని, వార్త ప్రపంచాన్ని విస్తరించడానికి ప్రజలకు అందించాలనే సంకల్పంతో నియోజకవర్గ, మండలాల వారీగా కంట్రీబ్యూటర్లు నియమించుకోవాలని భావిస్తున్నాము.

సెల్ : 9494 009 003

## 18 సంవత్సరాలు నిండిన వారందరూ

# ఓటర్‌గా నమోదు కావాలి

**కలంజ్యోతి, జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్, నర్సయ్య ఆదేశాల మేరకు ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ బుర్ర రాజబాబు గౌడ్, ఆధ్వర్యంలో ఓటరు అనే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబాబు గౌడ్, మాట్లాడుతూ..18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకోవాలని వివిధ స్థాయిలలో జరిగే ఎన్నికల్లో నిష్పక్ష పాతంగా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిమల్ల యాకూబ్, బొక్క స్వామి, బరిగెల సంపత్, పోటు తిరుపతి, గుగులోతు దేవోజి, కళాశాల జూనియర్ అసిస్టెంట్, ఎండి షఫీ, లైబ్రేరియన్ రాచకట్ల విజయ, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

